# ప్రభాత ఉదయం

తెలుగు దినపత్రిక



## రిపోర్టర్లు కావలెను

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా రిపోర్టర్లు కావలెను.

ఉదయం తెలుగు దినపత్రిక

సంప్రదించండి
ఫోన్: 93910 89608



సంపుటి: 3 | సంచిక: 144 | పేజీలు: 5 | వెల: రూ.3/- | గురువారం 4 సెప్టెంబర్ 2025 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి


# కాంగ్రెస్ అంటేనే పేదలపక్షం

ఇందిరమ్మ ఇల్లు లేని ఊరు ఉండదు

ఇందిరమ్మ ఇళ్ల బాధ్యతను నెరవేరుస్తున్న పొంగులేటి

పదేళ్లుగా లేని రేషన్ కార్డులు ఇచ్చాం

పేదలందరికి సన్నబియ్యం సరఫరా

బిఆర్ఎస్ సచ్చిన పాము.. దానిని మళ్లీమళ్లీ చంపడమెందుకు?

లక్షకోట్లను పంచుకోవడంలో కెసిఆర్ కుటుంబంలో కలహాలు

కత్తులతో ఒకరినొకరు పొడుచుకుంటున్నారు

వారి పంచాయితీలో తలదూర్చే సమయంమాకెక్కడిది

ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభంలో సిఎం రేవంత్ రెడ్డి




**అశ్వరావుపేట సెప్టెంబర్ 3 (ప్రభాత ఉదయం)**

హనుమాన్ గుడి లేని ఊరు ఉండొచ్చు గానీ.. ఇందిరమ్మ ఇల్లు లేని ఊరు ఉండదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. పేదలందరికీ ఇళ్లు వచ్చేలా చేయాలన్నా.. ధరణి భూతం నుంచి రైతులకు విముక్తి కల్పించాలన్నా సమర్థుడైన మంత్రి కావాలని భావించా. అందుకే, పార్టీ అధిష్ఠానాన్ని ఒప్పించి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి గృహనిర్మాణ, రెవెన్యూ శాఖలు అప్పగించా. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ కార్యక్రమాన్ని మంత్రి పొంగులేటి విజయవంతం చేశారని అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం బెండాలపాడులో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఏర్పాటు చేసిన గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం దామరచర్లలో నిర్వహించిన బహిరంగసభలో సీఎం ప్రసంగించారు. ఇల్లులేని ప్రతి పేదవాడికి ఇల్లు ఇస్తామని గతంలో వైఎస్ఆర్ ప్రకటించారు. రాష్ట్రంలో 2004 నుంచి 2014 మధ్య 22 లక్షల ఇందిరమ్మ ఇళ్లను కాంగ్రెస్ ప్రభుత్వం కట్టించి ఇచ్చింది. ఇందిరమ్మ ఇళ్లలోకి పేదలు ప్రవేశించినప్పుడు వచ్చే ఆనందం వెలకట్టలేనిది. పేదల కష్టాలు మాకు తెలుసు కాబట్టే .. పేదరికాన్ని రూపుమాపాలని నిర్ణయించుకున్నాం. రాష్ట్ర ప్రజలకు పదేళ్లపాటు–.. కొత్త రేషన్ కార్డులు అంటే ఏంటో తెలియదు. మా ప్రభుత్వం రాగానే లక్షలాది రేషన్ కార్డులు, ఇళ్లు ఇచ్చాం. మేము ఏ బియ్యం తింటున్నామో.. పేదలకూ అవే సన్నబియ్యం ఇస్తున్నాంఅని రేవంత్‌రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ విషనాగు. ఈ పాములో కాలకూట విషం ఉంది. అయితే, ప్రజలు దాని కోరలు ఎప్పుడో పీకేశారని సీఎం రేవంత్‌రెడ్డి తీవ్రంగా ..మిగతా 2లో




## మీ కుటుంబ పంచాయితీల మధ్య మమ్మల్ని తీసుకురావద్దు

### సీఎం రేవంత్ రెడ్డి

ఎస్‌జీడీ ఫార్మా రెండో యూనిట్ ప్రారంభించిన సీఎం

మహబూబ్‌నగర్ మూసాపేట మండలంలో వేములలో సీఎం పర్యటన

14 అసెంబ్లీ స్థానాల్లో యంగ్ ఇండియా స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడి

**మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 3 (ప్రభాత ఉదయం)**

తాను ఎమ్మెల్సీ కవిత వెనుకున్నట్లు ఒకరంటున్నారని, హరీశ్‌రావు, సంతోష్ వెనుక ఉన్నానని మరొకరు అంటున్నారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తాను ఎవరి వెనుకాల లేను అని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మహబూబ్‌నగర్ జిల్లా మూసాపేట మండలం వేములలో ఎస్‌జీడీ ఫార్మా యూనిట్ ప్రారంభించారు. అక్కడ ఏర్పాటు చేసిన సభలో సీఎం బీఆర్ ఎస్ పార్టీపై పలు విమర్శలు చేశారు.

నేను ప్రజల వెంటే ఉంటా : ఇప్పటికే బీఆర్ఎస్‌ను ప్రజలు తిరస్కరించారని, ప్రజలు తిరస్కరించిన ..మిగతా 2లో

## సీఏఏ కటాఫ్ తేదీ పొడిగింపు


నిబంధనలు సడలించిన కేంద్ర హోం మంత్రిత్వ శాఖ

పాక్, అఫ్గాన్, బంగ్లాదేశ్ నుంచి వచ్చిన మైనార్టీలకు ఊరట




**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 3 (ప్రభాత ఉదయం)**

పాకిస్థాన్, బంగ్లాదేశ్, అఫ్గానిస్థాన్ నుంచి వచ్చి భారత్‌లో ఆశ్రయం పొందుతున్న మైనార్టీలకు కేంద్రం ఊరట కల్పించింది. వివిధ రకాల కారణాలతో డిసెంబరు 31, 2024 తేదీ లోపు భారత్‌కు వచ్చిన ముస్లిమేతర శరణార్థుల వద్ద పాస్‌పోర్టు, ఇతర పత్రాలు లేకపోయినా వారు భారత్‌లో ఉండేందుకు అనుమతిస్తున్నట్లు కేంద్ర హోంశాఖ వెల్లడించింది. ఆయా దేశాల నుంచి వచ్చిన హిందువులు, క్రైస్తవులు, సిక్కులు, జైనులు, బౌద్ధులు, పార్సీలకు భారత పౌరసత్వం కల్పిస్తామని పేర్కొంటూ నోటిఫికేషన్ జారీ చేసింది. అయితే గతేడాది అమల్లోకి వచ్చిన పౌరసత్వ సవరణ చట్టం(సీఏఏ) ప్రకారం.. 2014 డిసెంబరు 31 కంటే ముందు పాకిస్థాన్, బంగ్లాదేశ్, అఫ్గానిస్థాన్‌ల నుంచి వలస వచ్చిన ముస్లిమేతర ..మిగతా 2లో



## చైనా విక్టరీ డే వేడుకలు

### భారీ అధునాతన ఆయుధ ప్రదర్శన

**బీజింగ్, సెప్టెంబర్ 3 (ప్రభాత ఉదయం)**

డ్రాగన్ దేశం చైనాలో ప్రతి ఏటా జరిగే విక్టరీ వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. విక్టరీ డే సందర్భంగా చైనా.. తొలిసారి అధునాతన ఆయుధాలను ప్రదర్శించింది. ఇక, ఈ ప్రదర్శనను రష్యా అధ్యక్షుడు పుతిన్, ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్, పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ తిలకిం చారు. చైనా విక్టరీ డే వేడుకల్లో పలు దేశాల నేతలు పాల్గొన్నారు. దీనికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. ఇక, రెండో ప్రపంచ యుద్ధంలో జపాన్‌పై విజయానికి గుర్తుగా చైనా ఏటా విక్టరీ డే వేడుకలు జరుపుకుంటోంది. చైనాలోని తియానన్‌మెన్ స్వ్కేర్ విక్టరీ వేడుకలు జరుగుతున్నాయి. ఇక, 80వ వార్షికోత్సవానికి 26 దేశాలకు చెందిన అధినేతలు విచ్చేశారు. భారీ భద్రత నడుమ నిర్వహిస్తున్న విక్టరీ డే వేడుకలను నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమం వీక్షించేందుకు దాదాపు 50వేల మందికి పైగా ప్రజలు హాజరయ్యారు. వేడుకల్లో భాగంగా తొలిసారి అధునాతన ఆయుధాలను చైనా ప్రదర్శించింది. యుద్ధ విమానాలు, క్షిపణులు, ఎలక్ట్రానిక్ యుద్ధ సామగ్రి ప్రదర్శించింది. ఈ క్రమంలో ప్రపంచానికి తన బలాన్ని చూపించేందుకు.. తొలిసారిగా హైప్రొఫైల్ ఆయుధాలను చైనా ..మిగతా 2లో

## రేవంత్‌తో కలిసి హరీష్ కుట్రలు

రేపటి రోజు రామన్నకు ప్రమాదమే..

హరీష్ ట్రబుల్ షూటర్ కాదు.. డబుల్ షూటర్.. హరీష్ వల్లే ఓటములు..

గ్రీన్ ఇండియా పేరుతో సంతోష్ రావు ఓవరాక్షన్.. కవిత కీలక ప్రెస్‌మీట్

**హైదరాబాద్, సెప్టెంబర్ 3 (ప్రభాత ఉదయం)**

పార్టీ నుంచి సస్పెండ్ అయిన తర్వాత కవిత మొదటి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి, ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసినట్టు తెలిపారు. స్పీకర్ ఫార్మాట్‌లో ఎమ్మెల్సీకి కవిత రాజీనామా చేశారు. ఇదే సమయంలో తాను ఏ పార్టీలో చేరడం లేదని క్లారిటీ ఇచ్చారు. సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేయవద్దని సూచించారు. అక్రమ కేసుల్లో నేను జైలుకు వెళ్లి వచ్చిన తర్వాత.. పలు కార్యక్రమాల్లో పాల్గొన్నాను తప్ప.. పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు వ్యతిరేకంగా ఎప్పుడూ ప్రవర్తించలేదు. నా సస్పెన్షన్ వార్తలను మీడియాలో చూశాను. సస్పెండ్ చేస్తున్నట్టు నిన్న బీఆర్ఎస్ నుంచి ఓ ప్రకటన వచ్చింది. లేఖలో ఉన్న రెండు అంశాలపై నేను మాట్లాడాలి అనుకుంటున్నాను. ఎక్కడ అన్యాయం జరిగితే అక్కడికి వెళ్లి మాత్రమే నేను మాట్లాడాను. గులాబీ పార్టీ కండువా కప్పుకుని పార్టీ తరఫున ప్రజా సమస్యలపై పోరాడటం పార్టీ వ్యతిరేకమా?. ఎక్కడ అన్యాయం జరిగితే అక్కడికి వెళ్లి మాత్రమే నేను మాట్లాడాను. లేఖలో ఉన్న రెండు అంశాలపై నేను మాట్లాడాలి అనుకుంటున్నాను. కేసీఆర్ నుంచే సామాజిక తెలంగాణ ..మిగతా 2లో






## జీఎస్టీ కౌన్సిల్ కీలక నిర్ణయాలు

కొన్ని వస్తువులు చౌక, కొన్ని ప్రియం!

ఇకపై రెండే జీఎస్టీ శ్లాబులు.. కేంద్రం నిర్ణయం

ఇకపై 5, 18 శాతం చొప్పున రెండే పన్ను రేట్లు

షాంపూ, టూత్‌పేస్ట్ వంటి పర్సనల్ కేర్ వస్తువులపై పన్ను తగ్గింపు

పొగాకు ఉత్పత్తులపై భారీగా పెంపు.. సెప్టెంబర్ 22 నుంచి అమల్లోకి

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 3 (ప్రభాత ఉదయం)**

సామాన్యులకు ఊరట కల్పిస్తూ కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ విధానంలో కీలక సంస్కరణలకు శ్రీకారం చుట్టింది. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన బుధవారం జరిగిన జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో పన్నుల శ్లాబులను హేతుబద్ధీకరిస్తూ సంచలన నిర్ణయం తీసుకున్నారు. ప్రస్తుతం ఉన్న నాలుగు శ్లాబుల ..మిగతా 2లో

# రేవంత్‌తో కలిసి హరీష్ కుట్రలు

మొదటి పేజీ తరువాయి...

ఎజెండా నేర్చుకున్నాను. పని గట్టుకుని నాపై తప్పుడు ప్రచారం చేశారు. నా తండ్రి చిటికెన వేలు పట్టుకుని రాజకీయాల్లో ఓనమాలు నేర్చుకున్నాను. కేసీఆర్ లాంటి తండ్రి కోట్లలో ఒక్కరు ఉంటారు. అలాంటి వ్యక్తి నాకు తండ్రిగా ఉన్నారు. అది నా అదృష్టం. ప్రస్తుత పరిస్థితుల కారణంగా నా తల్లితో కూడా నేను మాట్లాడటం లేదు. ఆమెను కలవలేకపోతున్నారు. ఇలాంటి కష్టం ఏ బిడ్డకు రాకూడదు. ఇద్దరు వ్యక్తులు నా కుటుంబాన్ని విచ్చినం చేశారు. నాశనం చేయాలని చూశారు. విధి అనేది ఒక్కటి ఉంది. కచ్చితంగా వారికి కాలమే సమాధానం చెబుతుంది. తప్పకుండా అనుభవిస్తారు.

నేను మొన్న చెప్పిన ఇద్దరు నేతలు నాపై చిలువలు పలువలుగా ప్రచారం చేశారు. హరీష్ రావు, సంతోష్‌రావు ఇంట్లో ఉన్న బంగారంతో సామాజిక తెలంగాణ అయితదా?. నాపై కుట్రలు జరుగుతుంటే చెల్లిగా.. వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఉన్న కేటీఆర్‌ని నాపై ప్రచారాన్ని ఆపాలని వేడుకున్నాను. పార్టీలో ఏం జరుగుతుందో చూడండి నాన్న. నేను కూడా మీలాగానే ముఖం మీదనే మాట్లాడతాను. రేపు కేటీఆర్, మీపై కూడా కుట్ర జరగొచ్చు. రేవంత్ రెడ్డితో కలిసి హరీష్ ఒకే విమానంలో ప్రయాణించారు. రేవంత్‌కు హరీష్ సరెండర్ అయిన తర్వాతే నాపై కుట్రలు మొదలయ్యాయి. వ్యక్తిగత లబ్ధి కోరుకునే వ్యక్తులు పార్టీ నుంచి నన్ను బయటపడేశారు. పార్టీని హస్తగతం చేసుకోవడానికి జరుగుతున్న కుట్ర ఇది.

రేపు ఇదే ప్రమాదం రామన్నకు కూడా పొంచి ఉంది. హరీష్ రావు బీజేపీతో కూడా టచ్‌లో ఉన్నారు. హరీష్, రేవంత్ ఒకే విమానంలో పర్యటించినప్పటి నుంచే నాపై కుట్రలు ప్రారంభమయ్యాయి. డబ్బు సంపాదించాలని, వ్యక్తిగత ప్రయోజనాల కోసం నన్ను పార్టీ నుంచి బయటకు పంపారు. రేవంత్, హరీష్ కుమ్మక్కై నాపై కుట్రలు చేశారు.



తుమ్మిడిహట్టి నుంచి మేడిగడ్డకు సైట్ మార్చినప్పుడు మంత్రి హరీష్‌రావే కదా?. ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టళ్లకు హరీష్ డెయిరీ నుంచి పాల పంపిణీ జరిగింది. నాపై తప్పుడు ప్రచారం జరుగుతుంటే వర్కింగ్ ప్రెసిడెంట్ స్పందించరా?. 103 రోజులైనా వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అడగరా?. నన్ను సస్పెండ్ చేసినా.. పార్టీలో నేను కోరుకున్న ప్రజాస్వామ్యం వచ్చింది.

హరీష్ ట్రబుల్ షూటర్ కాదు.. డబుల్ షూటర్. ట్రబుల్ క్రియేట్ చేసి దీన్ని సాల్వ్ చేసినట్టు చెప్పుకుంటారు. మీడియా మేనేజ్‌మెంట్‌లో హరీష్ సూపర్. 2018 ఎన్నికల్లో 25 మంది ఎమ్మెల్యేలకు హరీష్ అడిషనల్ ఫండింగ్ ఇచ్చారు. ఆయన ఫండింగ్ చేసిన వ్యవహారం నాకు స్పష్టంగా తెలుసు. రామన్నను ఓడించడానికి సిరిసిల్లకు 60 లక్షలు పంపారు. తెలంగాణ ఉద్యమం మొదటి నుంచి డే-1 నుంచి హరీష్ రావు లేరు. ఎమ్మెల్యే పదవికి, డిప్యూటీ స్పీకర్ పదవికి కేసీఆర్ రాజీనామా చేస్తుంటే హరీష్‌రావు వద్దన్నారు. తొమ్మిది, పది నెలల తర్వాత వచ్చారు. హరీష్ రావు నక్క జిత్తులను గమనించండి. నిజామాబాద్‌లో నా ఓటమిలో కూడా కుట్రలు చేశారు. కామారెడ్డిలో కేసీఆర్‌ను కూడా ఓడించే ప్రయత్నం చేశారు. ఇందులో సంతోష్ రావు హస్తం కూడా ఉంది. హుజురాబాద్‌లో ఈటల రాజేందర్ గెలుపునకు కూడా హరీషే కారణం. హరీష్ వల్లే రఘునందన్ రావు, ఇతర కీలక నేతలు బయటకు వచ్చారు. దుబ్బాకలో బీఆర్ఎస్ ఓడిపోయింది. ఇలాంటివి చాలానే జరిగాయి. జగ్గారెడ్డి, విజయశాంతి, విజయరామారావు కూడా పార్టీ వీడింది హరీష్ రావు వల్లే. ఆరడుగుల బుల్లెట్ ఇప్పుడు నాకు గాయం చేసింది. తర్వాత మీకు గాయం చేస్తుంది.

హరితహారం కేసీఆర్ పెడితే.. గ్రీన్ ఇండియా చాలెంజ్ పేరుతో నకిలీ కార్యక్రమం చేపట్టాడు. సంతోష్ రావు కూరలో ఉప్పు లాంటి వాడు. చిరంజీవి, ప్రభాస్ లాంటి సినీ నటులను మోసం చేసిన గ్రీన్ ఇండియా కార్యక్రమంలో పాల్గొనేలా చేసి ఫారెస్ట్‌ను కొట్టేద్దామనుకున్నారు. సిరిసిల్లలో ఏడుగురు దళిత బిడ్డలను పోలీసులు ఇసుక వ్యవహారంలో కొట్టడానికి సంతోష్ రావు బాధ్యుడు. ఆయన కారణంగా కేటీఆర్, పార్టీకి నష్టం కలిగింది. సంతోష్ రావుతోనూ రేవంత్ మ్యాచ్ ఫిక్సింగ్ ఉంది. తెలంగాణ ఆత్మగా జాగృతి పని చేసింది. బీఆర్ఎస్ పార్టీకి నేనేమీ చేయలేదా?. పార్టీలో నా కాంట్రిబ్యూషన్ లేదా?. హరీష్, సంతోష్‌లదే ఉందా?. వాళ్లు మేకవన్నె పులులు నాన్న. కలికాలం కాబట్టి వాళ్ల టైమ్ నడుస్తోంది. బీఆర్ఎస్ హార్డ్ వేర్ అయితే.. జాగృతి సాఫ్ట్‌వేర్ అని చెప్పుకొచ్చారు.

ఏ పార్టీలో చేరను..

చివరగా.. తాను ఏ పార్టీలో చేరడం లేదని క్లారిటీ ఇచ్చారు. కాంగ్రెస్, బీజేపీలో గానీ చేరడం లేదన్నారు. తన భవిష్యత్ గురించి జాగృతి నేతలు, బీసీ నాయకులు, అన్ని వర్గాల వారితో చర్చించిన తర్వాతే నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. నాకు పదవులు ముఖ్యం కాదు. తెలంగాణ ప్రజలే ముఖ్యం అని చెప్పుకొచ్చారు.



చీటకోడూర్ రిజర్వాయర్ ఫిల్టర్ బెడ్లను పరిశీలిస్తున్న కొమ్మూరి ప్రతాప్ రెడ్డి

## చిటకోడూరు రిజర్వాయర్ ఫిల్టర్ బెడ్లను పరిశీలించిన కొమ్మూరి

### పట్టణ ప్రజలకు నిరంతరం స్వచ్ఛమైన నీరు విడుదల చేయాలి

జనగామ, సెప్టెంబర్ 03(ప్రభాత ఉదయం) జిల్లా లోని జనగామ మండలం చిటకోడూరు రిజర్వాయర్ ఫిల్టర్ బెడ్లను ఆకస్మతిక తనిఖీ చేసి పరిశీలించిన జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, నియోజకవర్గ ఇంచార్జ్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి.అనంతరం కొమ్మూరి ప్రతాప్ రెడ్డి జనగామ మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి మరియు ఇతర అధికారులతో మాట్లాడుతూ జనగామ పట్టణ ప్రజలకు నిరంతరం స్వచ్ఛమైన నీరు విడుదల చేయాలి అని అన్నారు. అదేవిధంగా అధికారులు ఎప్పటి కప్పుడు ఫిల్టర్ బెడ్లను పరిశీలించి,తగు జాగ్రత్తలు పాటించి , తాగునీరు విషయంలో అధికారులు శ్రద్ధా చూపి ప్రజలకు నీటి విషయంలో ఎక్కడ ఇబ్బందులు రాకుండా చూడాలని అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ ఆకస్మతిక తనిఖీ లో కొమ్మూరి వెంట జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెంచారపు బుచ్చిరెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు చెంచారపు కరుణాకర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మెరుగు బాలరాజు, నాయకులు తాటి కుమార్, బనుక ప్రభాకర్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ప్రకాశ్ యాదవ్, చిటకోడూరు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిక్కుల వెంకటేష్, రాజు తదితరులు పాల్గొన్నారు..





## కాంగ్రెస్ అంటేనే పేదలపక్షం


మొదటి పేజీ తరువాయి...

విమర్శించారు. హరీష్ రావు సీఎం రేవంత్ రెడ్డితో కుమ్మక్కయ్యారంటూ కవిత చేసిన వ్యాఖ్యలపైనా ఆయన స్పందించారు. లక్ష కోట్లు- దోచుకున్న వ్యక్తి ఇంట్లో కలహాలు మొదలయ్యాయి. పంపకాల్లో తేడాలు వచ్చి ఒకరినొకరు కొట్టుకుంటున్నారు. అక్క, అన్న, చెల్లి, బావ ఒకరినొకరు కత్తులతో పొడుచుకుంటున్నారు. దోపిడీ సొమ్ము వాళ్లింట్లో చిచ్చు పెట్టింది. సంపాదించుకున్న టీవీలు, పేపర్ల కోసం కొట్టుకుంటున్నారు. వాళ్లు వాళ్లు కొట్టు-కుంటూ మాపై నిందలు వేస్తున్నారు. మా పంచాయితీల్లోకి మమ్మల్ని లాగొద్దు. చచ్చిన పామును మళ్లీ చంపాల్సిన అవసరం మాకేముంది. బీఆర్ఎస్ ను ప్రజలే బొందపెట్టారని సీఎం రేవంత్ మండిపడ్డారు. దామరచర్ల బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ, సొంతిల్లు అనేది ప్రతి పేదవాడి జీవితస్వప్నం అని.. గత పదేళ్లు పేదలకు ప్రభుత్వ ఇళ్లు దక్కలేదని అన్నారు. ఏటా 2 లక్షల ఇళ్లు కట్టినా పదేళ్లలో 20 లక్షల మందికి వచ్చేవని.. కానీ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు అంటూ గత ప్రభుత్వం ప్రజలను మభ్యపెట్టిందని విమర్శించారు. ఇప్పుడు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల కళ్లలో ఆనందం కనబడుతోంది. అర్హులందరికీ ఇందిరమ్మ ఇళు మంజూరు చేస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ తెచ్చిన ధరణికి పాతరేసి భూభారతి తీసుకొచ్చి రైతుల సమస్యలు పరిష్కరించామని వెల్లడించారు. మునుపెన్నడూ లేని విధంగా రేషన్ షాపుల్లో సన్నబియ్యం సరఫరా చేస్తున్నామని అన్నారు. మన పిల్లలు బర్రెలు, గొర్రెలు కాచుకోవాలని కేసీఆర్ పార్టీ వాళ్లు అంటారని.. వాళ్ల పిల్లలు మాత్రం చదువుకుని రాజ్యం ఏలి దోచుకుంటారట అంటూ తీవ్రంగా విమర్శించారు. టీవీలు, పేపర్లు సంపాదించుకున్నారు.. వాటి కోసం కొట్టు-కుంటు-న్నారని ఆరోపించారు. దోపిడీ సొమ్మే ఇవాళ వాళ్ల మధ్య చిచ్చు పెట్టిందని, వాటాల కోసం వాళ్లు వాళ్లు కొట్టుకుంటూ మాపై నిందలు వేస్తున్నారని ఫైర్ అయ్యారు. బీఆర్ఎస్ పార్టీని ప్రజలే బొంద పెట్టారని.. సచ్చిన పామును చంపాల్సిన అవసరం మాకేముందని ఎద్దేవా చేశారు. మీ కుటుంబ పంచాయితీలోకి మమ్మల్ని లాగొద్దని హెచ్చరించారు. బెండాలపాడులో ఇందిరమ్మ ఇళ్ల పైలాన్???ను ఆవిష్కరించారు సీఎం రేవంత్. అనంతరం ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించి లబ్ధిదారులతో కలిసి గృహ ప్రవేశం చేశారు. తెలంగాణ తొలి దశ ఉద్యమం ఖమ్మం జిల్లా పాల్వంచలోనే మొదలైందని, ఖమ్మం జిల్లా ప్రజల తెలంగాణకు దిశ దిశను చూపించారన్నారు. ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు అండగా నిలబడాలని కమ్యూనిస్టులు కాంగ్రెస్‌తో కలిశారు. ఇది ఎన్నికల స్టంట్ కాదు. ప్రజలు ఆలోచన చేయాలి. రోటీ, కప్డా, మకాన్ అనే నినాదాన్ని నాడు ఇందిరమ్మ కొనసాగిస్తే, అదే నినాదాన్ని నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తోంది.

## జీఎస్టీ కౌన్సిల్ కీలక నిర్ణయాలు

మొదటి పేజీ తరువాయి...

స్థానంలో ఇకపై కేవలం రెండే శ్లాబులు అమలు చేయాలని నిర్ణయించారు. దీని ప్రకారం, 12 శాతం, 28 శాతం శ్లాబులను రద్దు చేసి, కేవలం 5 శాతం, 18 శాతం శ్లాబులను మాత్రమే కొనసాగించనున్నారు. ఈ మార్పుల వల్ల ప్రజలు నిత్యం వినియోగించే అనేక వస్తువుల ధరలు గణనీయంగా తగ్గనున్నాయి. ముఖ్యంగా హెయిర్ ఆయిల్, షాంపూ, టూత్‌పేస్ట్, డెంటల్ ఫ్లాస్ వంటి పర్సనల్ కేర్ ఉత్పత్తులపై జీఎస్టీని 18 శాతం నుంచి 5 శాతానికి తగ్గించారు. అదేవిధంగా, నమ్‌కీన్‌లు, భుజియా, మిక్చర్లు, ఇతర రెడీ-టు-ఈట్ ప్యాకేజ్డ్ స్నాక్స్‌పై పన్నును 12 శాతం నుంచి 5 శాతానికి తగ్గించారు. దీంతో ఇవి మరింత అందుబాటు ధరల్లోకి రానున్నాయి. మరోవైపు, కొన్ని వస్తువులపై ప్రభుత్వం పన్ను భారాన్ని భారీగా పెంచింది. సిగార్లు, సిగరెట్లు, ఇతర పొగాకు ఉత్పత్తులపై పన్నును 28 శాతం నుంచి ఏకంగా 40 శాతానికి పెంచుతూ నిర్ణయం తీసుకుంది. అలాగే, చక్కెర లేదా ఇతర స్వీటెనర్లు కలిపిన అన్ని రకాల పానీయాలు, ఏరియేటెడ్ వాటర్స్‌పై కూడా పన్నును 28 శాతం నుంచి 40 శాతానికి పెంచారు. సేవలపై చేసిన మార్పులు సెప్టెంబర్ 22వ తేదీ నుంచి అమల్లోకి వస్తాయని కౌన్సిల్ స్పష్టం చేసింది. పన్ను రేట్లను హేతుబద్ధీకరించడం ద్వారా సామాన్యులు, మహిళలు, విద్యార్థులు, మధ్యతరగతి ప్రజలతో పాటు రైతులకు ప్రయోజనం చేకూర్చడమే లక్ష్యంగా ఈ సంస్కరణలు చేపట్టినట్లు ప్రభుత్వం పేర్కొంది. స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో ప్రధాని నరేంద్ర మోదీ ప్రస్తావించినట్లుగా, నిర్మాణాత్మక సంస్కరణలు, రేట్ల హేతుబద్ధీకరణ, జీవన సౌలభ్యం అనే మూడు స్తంభాలపై దృష్టి సారించి ఈ మార్పులు చేసినట్లు తెలుస్తోంది. ఈ సంస్కరణల వల్ల వర్గీకరణ సంబంధిత వివాదాలు తగ్గడంతో పాటు, ఆర్థిక కార్యకలాపాలు పుంజుకుంటాయని ప్రభుత్వం భావిస్తోంది.



## ఫారెస్ట్ గణేశ్

అడవులను పరిరక్షించుకోవాలంటు, అప్పుడే మానవ మనుగడ సాధ్యమౌతుందనే కాన్సెప్ట్ తో బుద్వేల్ బన్సీలాల్ నగర్ లో శ్రీ శ్రీనివాస సేవా సమితి ఆధ్వర్యంలో వినాయక మండపం ఏర్పాటు చేశారు. సేవా సమితి అధ్యక్షుడు పెండ్యాల సాయి మల్లిక్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన విఘేశ్వరుని మండపం పలువురుని ఆలోచింపచేస్తుంది.

బుద్వేల్, ప్రభాత ఉదయం

## మీ కుటుంబ పంచాయితీల మధ్య మమ్మల్నితీసుకురావద్దు

మొదటి పేజీ తరువాయి...

వారి వెనుక తానెందుకు ఉంటాను? అని ప్రశ్నించారు. అంత చెత్త మనుషుల వెనుక తానెందుకుంటానని, దిక్కుమాలినోళ్ల వెనుక బుద్ధి ఉన్నవాడు ఎవడైనా ఉంటారా? అని సీఎం రేవంత్‌రెడ్డి వ్యంగ్యాస్త్రాలు విసిరారు. ఇంత పనికిమాలినోళ్లతో కలిసే సమయం తనకు లేదని, మీరు(బీఆర్ఎస్) కాలం చెల్లిన వెయ్యి నోటు వంటివారని అన్నారు. ఇన్ని దుర్మార్గాలు చేసిన మీరు ఎలా మనుగడ సాగిస్తారు? అని సీఎం ప్రశ్నించారు. తాను ప్రజల వెంట మాత్రమే ఉంటానని, మీ కుల, కుటుంబ పంచాయితీల మధ్య తమను తీసుకురావద్దని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. అవినీతి సొమ్ము పంపకాల్లో తేడాలు వచ్చి విభేదాలు వచ్చాయని పరోక్షంగా కవితను ఉద్దేశించి అన్నారు.

మీ కుల, కుటుంబ పంచాయితీల మధ్య మమ్మల్ని తీసుకురావద్దు : సీఎం రేవంత్ రెడ్డి

తెలంగాణ ఉద్యమంలో పాలమూరు జిల్లా : నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు ఇవ్వడానికి మహబూబ్‌నగర్ జిల్లా వేదిక కాబోతోందని, పాలమూరు జిల్లా ఒకనాడు వలసలకు మారుపేరు ఉండేదని సీఎం గుర్తుచేశారు. పాలమూరు బిడ్డల భాగస్వామ్యం లేకుండా ఏ ప్రాజెక్టు నిర్మాణం జరగలేదని, చదువు, నీళ్లు జిల్లా ప్రజలకు అందుబాటులో లేక వలసలు పోయారని ఆయన అన్నారు. కృష్ణా జలాలు పక్క నుంచి వెళ్తున్నా తాగు, సాగునీటి సమస్యలు ఉండేవని, సమస్య పరిష్కారానికి ప్రభుత్వ పెద్దలు ప్రయత్నాలు చేయలేదని ఆక్షేపించారు. తెలంగాణ ఉద్యమంలో పాలమూరు జిల్లా అండగా నిలిచిందని, మాజీ సీఎం కేసీఆర్‌ను మహబూబ్‌నగర్ ఎంపీగా గెలిపించారని అన్నారు.

"నేను ఎవరి వెనుకాల లేను. ఇప్పటికే వాళ్లను ప్రజలు తిరస్కరించారు. ప్రజలు తిరస్కరించిన వారి వెనుక నేనెందుకు ఉంటాను?. ఇన్ని దుర్మార్గాలు చేసిన మీరు ఎలా మనుగడ సాగిస్తారు? నేను ప్రజల వెంట మాత్రమే ఉంటాను. మీ కుల, కుటుంబ పంచాయితీల మధ్య మమ్మల్ని తీసుకురావద్దు" – రేవంత్ రెడ్డి, ముఖ్యమంత్రి

ప్రాజెక్టులు సంపూర్ణంగా పూర్తి కాలేదు : కేసీఆర్‌ను ఎంపీగా గెలిపించినా తమ ప్రాంతానికి సముచిత న్యాయం జరగలేదని, గత ప్రభుత్వ హయాంలో పలు ప్రాజెక్టులు సంపూర్ణంగా పూర్తి కాలేదని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. పేరుకే పాలమూరు వర్సిటీ అయినా పీజీ కాలేజీగానే మిగిలిందని, చదువు, ఉపాధి, నీటిపారుదలలో జిల్లాను అభివృద్ధి చేసుకోవాలని అన్నారు. ప్రణాళికలు రచించుకోకపోతే జిల్లాకు శాశ్వతంగా అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. మహబూబ్‌నగర్ జిల్లాకు ట్రిపుల్ ఐటీని మంజూరు చేసుకున్నామని, 14 అసెంబ్లీ స్థానాల్లో యంగ్ ఇండియా స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.

ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవాలు : నేడు భద్రాద్రి జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల పథకం లాంఛనంగా ప్రారంభం కానుంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం బెండాలపాడులో ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొంటారు. లబ్ధిదారులతో కలిసి గృహప్రవేశాల్లో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొననున్నారు.




## చైనా విక్టరీ డే వేడుకలు

మొదటి పేజీ తరువాయి...

ప్రదర్శించింది. నాల్గోతరం ప్రధాన యుద్ధ ట్యాంకర్ తొలి నమునాను ఇక్కడ ఆవిష్కరించినట్లు స్థానిక మీడియా పేర్కొంది. అధునాతన ఆయుధాలు, అత్యాధునిక మానవరహిత పరికరాలు, హైపర్‌సోనిక్ వంటి క్షిపణులను ప్రదర్శించిన్నట్లు తెలుస్తోంది. ఇవన్నీ దేశీయంగా తయారైనవేనని, ఇప్పటికే వినియోగంలో ఉన్నట్లు చైనా సైనిక వర్గాలు వెల్లడించాయి. గగనతల రక్షణ వ్యవస్థలు, వ్యూహాత్మక క్షిపణులు కూడా ప్రదర్శనలో ఉంచనున్నట్లు సమాచారం. తద్వారా ప్రపంచానికి తన సైనిక శక్తిని చాటే ప్రయత్నాలు డ్రాగన్ చేస్తున్నట్లు తెలుసింది. మరోవైపు, ఈ భారీ సైనిక కవాతు చైనా-జపాన్‌ల మధ్య వివాదంగా మారింది. ఈ వేడుకలో పాల్గొనొద్దని ప్రపంచ నాయకులను టోక్యో కోరింది. జపాన్ చేసిన ఈ అభ్యర్థనపై చైనా దౌత్యపరమైన నిరసనను తెలియజేసింది. తియాన్‌జిన్‌లో జరిగిన ఎస్‌సీవో శిఖరాగ్ర సమావేశానికి వచ్చిన నేతలందరూ ఇందులో పాల్గొంటారని తెలిపింది. ఇక, 66 సంవత్సరాలలో చైనా విక్టరీ వేడుకలకు హాజరైన మొదటి ఉత్తర కొరియా అధ్యక్షుడిగా కిమ్ జోంగ్ ఉన్ రికార్డుల్లోకి ఎక్కాడు.

## సీఏఏ కటాఫ్ తేదీ పొడిగింపు

మొదటి పేజీ తరువాయి...

శరణార్థులకు మాత్రమే భారత పౌరసత్వం కల్పించనున్నట్లు- కేంద్రం వెల్లడించింది. తాజాగా ఈ పౌరసత్వ నిబంధనలకు సడలింపులు కల్పిస్తూ ఈ నిర్ణయం తీసుకుంది. పౌరసత్వ సవరణ చట్టం(సీఏఏ) 2025లో భాగంగా ఈ చర్యలు తీసుకుంటు-న్నట్లు- కేంద్ర హోంశాఖ తన ఉత్తర్వుల్లో పేర్కొంది. 'అఫ్గానిస్థాన్, బంగ్లాదేశ్, పాకిస్థాన్‌లలో మతపరమైన హింసల కారణంగా భయంతో డిసెంబరు 31, 2024 తేదీలోపు భారత్‌ను ఆశ్రయించిన ముస్లిమేతర శరణార్థులకు భారత పౌరసత్వం ఇవ్వడానికి కేంద్రం చర్యలు తీసుకుంటు-ంది. చెల్లుబాటు- అయ్యే గుర్తింపు పత్రాలు లేకపోయినా భారత్‌లో నివసించవచ్చు. ఇకపై వారికి న్యాయపరమైన అడ్డంకులు తొలగిపోతాయి. దశాబ్దాలతరబడి కాందిశీకుల్లా బతుకుతున్న వారికి గౌరవప్రదమైన జీవితం లభిస్తుంది. దేశంలో ఎక్కడి-కైనా వారు రాకపోకలు సాగించొచ్చు. ఆస్తులు కొనవచ్చని హోంశాఖ వెల్లడించింది. పాకిస్థాన్, బంగ్లాదేశ్, అఫ్గానిస్థాన్‌ల నుంచి వలస వచ్చిన ముస్లిమేతర శరణార్థుల వద్ద తగిన పత్రాలు లేకపోయినా వారికి సత్వరం మన పౌరసత్వాన్ని ఇచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం గతేడాది పౌరసత్వ సవరణ చట్టం-2019 ని అమల్లోకి తెచ్చింది. సీఏఏ-2019 చట్టం ప్రకారం.. పాకిస్థాన్, బంగ్లాదేశ్, అఫ్గానిస్థాన్‌ల నుంచి వలస వచ్చిన ముస్లిమేతర శరణార్థుల వద్ద తగిన పత్రాలు లేకపోయినా వారికి సత్వరం భారత పౌరసత్వాన్ని ఇచ్చేలా కేంద్రం నిబంధనల్ని రూపొందించింది. 2014 డిసెంబరు 31 కంటే ముందు ఈ మూడు దేశాల నుంచి మన దేశానికి వచ్చిన హిందువులు, -క్రై-స్తవులు, సిక్కులు, జైనులు, బౌద్ధులు, పార్సీలకు ఈ నిబంధనలు వర్తిస్తాయి. దరఖాస్తు పక్రియ అంతా ఆన్‌లైన్‌లోనే ముగుస్తుంది.

# సైన్స్ ల్యాబ్‌తో సృజనాత్మకత ప్రోత్సాహం

## స్వీయ నిర్దేశిత అభ్యాసం

**ల్యాబ్ ల ఏర్పాటు కి ముందుకు వచ్చిన ఎన్జిఓ లకు ప్రత్యేక అభినందనలు**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

జనగామ, సెప్టెంబర్ 03(ప్రభాత ఉదయం): సైన్స్ ల్యాబ్ లు విద్యార్థుల సృజనాత్మకతను ప్రోత్సహిస్తాయని.. అలాగే వారి సొంత ఆలోచనలను రూపొందించుకోవడంలో సైన్స్ ల్యాబ్ లు సహాయపడుతయని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు .అమెరికన్ ఇండియా ఫౌండేషన్,అట్లాసియాన్ ఎన్జిఓ లు ముందుకు వచ్చి 15 లక్షల ఖర్చు తో పెంబర్తి లోని జడ్పీ హై స్కూల్ లో ఏర్పాటు చేసిన సైన్స్ ల్యాబ్ లను ఎన్జిఓ ప్రతినిధులతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ బుధవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతు.. ఈరోజుల్లో సైన్స్ అండ్ టెక్నాలజీ కి ఎక్కువ ప్రాధాన్యం ఉందని... విద్యార్థులు ఆ దిశగా ప్రత్యేక దృష్టి పెట్టి.. దాని మీద పరిజ్ఞానాన్ని పెంపొందించుకుంటే..భవిష్యత్తులో కొత్త కొత్త ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టవచ్చున్నారు .ఈ ల్యాబ్ లను



ఎన్జిఓ సహకారంతో పెంబర్తి హైస్కూల్‌లో సైన్స్ ల్యాబ్ ను ప్రారంభిస్తున్న జిల్లా కలెక్టర్

సద్వినియోగం 88చేసుకోవాలని... రోజూ రోజూ కు అవగాహనను పెంచుకోవాలని జిల్లా లో పెంబర్తి జడ్పీ హై స్కూల్ ఒక మాడల్ స్కూల్ గా రూపుదిద్దుకోవాలన్నారు విద్యార్థులు శాస్త్రీయ వాస్తవాలు అలాగే సిద్ధాంతాలను నేర్చుకోవడంతో పాటు వివరించడానికి సైన్స్ ల్యాబ్ చాలా అవసరమన్నారు విద్యార్థులకు వారి స్వంత ఆలోచనలను రూపొందించుకోవడానికి... వాటిని వాస్తవ ప్రపంచంలో ఆచరణీయంగా మార్చడానికి సైన్స్ ల్యాబ్ లు అవకాశాలను అందిస్తుందన్నారు . ఒక విద్యార్థి మనస్సులో ఏదైనా ఆలోచన ఉంటే, వారు దానిని ప్రయోగశాలలో సరైన పద్ధతిలో అమలు చేయడానికి ప్రయత్నిస్తరన్నారు.విద్యార్థులు తమ స్వంత అభ్యాసాన్ని నిర్దేశించుకోవడానికి సైన్స్ ల్యాబ్ లు దోహధపడతాయని... ప్రయోగాల నుండి నేర్చుకునే సమాచారాన్ని భవిష్యత్ అధ్యయనాలు లేదా ప్రాజెక్టులలో ఉపయోగించవచ్చన్నారు హౌడి ప్రింటర్, టెలిస్కోప్, డ్రోన్, రోబోటిక్, కోడింగ్, రాకెట్, స్పెస్ సైన్స్ తదితర ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని విద్యార్థులకు ప్రత్యక్షంగా అందించేందుకు వీలుగా రెండు రూమ్ లో ఏర్పాటు చేసినా ఈ సైన్స్ ల్యాబ్ లలో.. సైన్స్ అండ్ ఇంజనీరింగ్ మ్యాథమెటిక్స్ ల్యాబ్, టీచర్స్ కార్నర్ ల్యాబ్ లు ఉన్నాయని... విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు కూడా తమ నాలెడ్జి ను మరింత పెంపొందించుకునే అవకాశం ఉందన్నారు.ఈ కార్యక్రమం లో అమెరికా ఇండియా ఫౌండేషన్ తెలంగాణ ప్రతినిధి రమేష్, అట్లాస్ ప్రతినిధులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగరాణి, ఏఎంఓ శ్రీనివాస్, ఏంఈఓ శంకర్ రెడ్డి, పాఠశాలఉపాధ్యాయు లు విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.





# కారు బోల్తా...తప్పిన పెనుప్రమాదం

**ప్రాణపాయం నుండి బయటపడిన రిటైర్డ్ ఏ.ఎస్.ఐ నరసింహారెడ్డి**

గద్వాల రూరల్, సెప్టెంబర్ 3 (ప్రభాత ఉదయం)ప్రమాదవశాత్తు ఓ కారు అదుపుతప్పి బోల్తాపడిన ఘటనలో తృటిలో పెను ప్రమాదం తప్పింది. గద్వాల మండలం జమ్మిచేడు సమీపంలో ఈ ఘటన బుధవారం సాయంత్రం చోటుచేసుకుంది. వివరాలోకివెళ్తే మహబూబ్ నగర్ జిల్లా జానంపేట కు చెందిన నరసింహారెడ్డి మల్దకల్ మండలంలో ఏఎస్ఐ గా విధులు నిర్వహిస్తున్న సమయంలో కొంత వ్యవసాయ భూమిని కొనుగోలు చేశాడు. బుధవారం తన వ్యవసాయ పొలాన్ని పరిశీలించడానికి మల్దకల్ వచ్చాడు. పనులు ముగించుకొని మహబూబ్ నగర్ కు వెళ్తున్న క్రమంలో జమ్మచేడు గ్రామ సమీపంలో కారు అదుపు తప్పి వ్యవసాయ పొలంలో బోల్తాపడింది. ఈ ఘటనలో నరసింహ్మా రెడ్డి ప్రాణప్రాయం నుంచి తప్పించుకోగ, కారు పూర్తిగా ధ్వంసమైంది.

# తాగునీటిని దుర్వినియోగం చేసిన ఇద్దరికీ జరిమానా విధించిన జలమండలి అధికారులు



హైదరాబాద్,సెప్టెంబర్ 3 (ప్రభాత ఉదయం) తాగునీటిని దుర్వినియోగం చేసిన ఇద్దరికి అధికారులు బుద్ధి చెప్పారు.ఏకంగా వారికి జరిమానా విధించి భేష్ అనిపించుకున్నారు.ఈ ఘటన బంజారాహిల్స్ లో చోటుచేసుకుంది. వివరాల ప్రకారం.. జలమండలి ఎండీ అశోక్ రెడ్డి బంజారా హిల్స్ ప్రధాన రహదారిపై వెళుతుండగా రోడ్ నెంబర్ 12లో నీరు లీకేజి అయినట్టు ఎండీ గమనించారు.స్థానిక మేనేజర్ ను లీకేజికి కారణాలు ఆరా తీయమని ఆదేశించడంతో ఓ అండ్ డివిజన్ స్థానిక మేనేజర్ వెళ్లి పరిశీలించారు.అయితే దగ్గరికి వెళ్లి చూస్తే ఒక వ్యక్తి జలమండలి సరఫరా చేసే నీటితో కార్,బైక్ కడిగాడు.ఇదే విషయం ఎండీకి వివరించారు.దీంతో ఎండీ ఆగ్రహం వ్యక్తం చేసి తాగునీటిని ఇలా ఇతర అవసరాలకు వినియోగించవద్దని చెప్పారు.అంతే కాకుండా అతనికి నోటీసు అందించి,జరిమానా వేయాలని సంబంధిత మేనేజర్ ను ఆదేశించారు.ఎండీ ఆదేశాల మేరకు ఆ వ్యక్తికి రూ.10 వేల జరిమానా విధించారు.అలాగే ఆ ప్రాంతంలోనే మరో వ్యక్తి తాగునీటి సంపు నిండి ఓవర్ ఫ్లో అయి దాదాపు ఒక కిలో మీటర్ వరకు తాగునీరు రహదారిపై ప్రవహించింది.నిర్లక్ష్యంతో నీటిని వృధా చేసినందుకు ఈ వ్యక్తికీ రూ.5 వేల జరిమానా విధించారు.జలమండలి సరఫరా చేసే తాగునీరు ఇలా ఇతర అవసరాలకు వినియోగించద్దని ఎండీ విజ్ఞప్తి చేశారు.ఎవరైనా ఇలాంటి పనులు చేస్తే తగిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.



వినాయక నిమజ్జన పనులను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్

# వినాయక నిమజ్జన ఏర్పాట్లను పటిష్టంగా చేపట్టండి

**అధికారులను ఆదేశించిన అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్**

జనగామ, సెప్టెంబర్ 03(ప్రభాత ఉదయం): జిల్లా కేంద్రంనికి దగ్గర లోని గ్రామాల వినాయకులను నిమజ్జనల కోసం లింగాల ఘనపురం మండలం నెల్లుట్ల గ్రామ పరిధిలోని చెరువు వద్ద ఏర్పాటు చేస్తున్న వినాయక నిమజ్జనం ఏర్పాట్ల నిర్వహణ పనులను బుధవారం జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ పరిశీలించారు. ఏర్పాట్లను పటిష్టంగా చేపట్టాలని, త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అదనపు కలెక్టర్ వెంట జనగామ రెవెన్యూ డివిషనల్ అధికారి గోపిరామ్ , మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి, జనగాం తహసీల్దార్ , ఇంజనీరింగ్ అధికారులు. తదితరులు పాల్గొన్నారు.



శ్రీ హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో అన్న ప్రసాదం లో పాల్గొన్న వెస్ట్ జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్

# నిమజ్జనం ప్రశాంతంగా జరుపుకోవాలి

**వెస్ట్ జోన్ డీసీపీ రాజ మహేంద్ర నాయక్**

జనగామ, సెప్టెంబర్ 03(ప్రభాత ఉదయం): వినాయక నిమజ్జన వేడుకలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని వెస్ట్ జోన్ జనగామ డీసీపీ రాజ మహేంద్ర నాయక్ భక్తులకు సూచించారు. బుధవారం పట్టణంలోని జ్యోతి నగర్ కాలనీలో జై హనుమాన్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో డీసీపీ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత భక్తి మార్గంలో నడిస్తే మెరుగైన సమాజ నిర్మాణం జరుగుతుందని అన్నారు. వేడుకల్లో భాగంగా మండపం వద్ద ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమాన్ని డీసీపీ ప్రారంభించారు. అనంతరం అసోషియేషన్ ప్రెసిడెంట్ బాల్దే దేవేందర్ డీసీపీని సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు తాదూరి వెంకట్ రెడ్డ్, మహేశ్వరం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# మెస్ కమిటీ సభ్యులు తప్పనిసరిగా సంతకాలు చేయాలి

**జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్**

గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 3 (ప్రభాత ఉదయం)పాఠశాలలో భోజనం ప్రారంభం కంటే ముందే మెస్ కమిటీ సభ్యులు తప్పనిసరిగా సంతకాలు చేయాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అన్నారు.బుధవారం ఇటిక్యాల మండలం కేంద్రంలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలుర పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కిచెన్, స్టోర్ రూమ్, డైనింగ్ హాల్ లలో వసతులను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు కోసం నాణ్యమైన విద్య అందించడంలో ఎలాంటి రాజీ ఉండకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు. వసతి,భోజనం, శుభ్రత, భద్రతపై అధికారులు నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు. పదవ తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించడానికి కృషి చేయాలని అన్నారు.మెనూ పట్టికను పరిశీలించి,విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని సూచించారు. పాఠశాలలో భోజనం వడ్డించే ముందు మెస్ కమిటీ సభ్యులు సంతకలు తీసుకోవాలని,అలాగే సభ్యుల జాబితాను వంటగదిలో ప్రదర్శించాలని ఆదేశించారు.స్టోర్ రూంలో నిల్వ ఉన్న సరుకుల నాణ్యతను పరిశీలించి,ఆహార నిల్వ రిజిస్టర్లు సక్రమంగా నిర్వహించాలని సూచించారు. పాఠశాల పరిసరాలన్నీ పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. విద్యార్థులతో మాట్లాడుతూ అల్పాహారం, భోజనం రుచికరంగా ఉంటోందా? అన్ని వసతులు అందుబాటులో ఉన్నాయా,మెనూ ప్రకారం ఆహారం అందిస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వీర భద్రప్ప, ప్రిన్సిపాల్ సురేష్, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రాంమోహన్

# 1996 కేంద్ర కార్మిక చట్టాన్ని అమలు చేయాలి: రాంమోహన్

గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 3 (ప్రభాత ఉదయం)భవన నిర్మాణ కార్మికులకు 1996 కేంద్ర కార్మిక చట్టాన్ని అమలు చేయాలని తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కన్ స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ (సీఐటీయు అనుబంధం) తెలంగాణ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వంగూరు రాములు, రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు రాంమోహన్ కోటంరాజు రత్నాకర్ డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలోని స్థానిక వాల్మీకి కమ్యూనిటీ హాల్లో జరిగిన మూడవ జిల్లా మహాసభలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1996 కేంద్ర కార్మిక చట్టం ప్రకారం భవన నిర్మాణ సంక్షేమ బోర్డు నుండి 11 రకాల సంక్షేమ పథకాలు అమలు చేయవలసి ఉన్న,పథకాల అమలులో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శించారు.భవన నిర్మాణ కార్మికులకు సొంత గృహాన్ని నిర్మించుకోవడానికి 5 లక్షల రూపాయలు ఇవ్వాలని,భవన నిర్మాణ కార్మికుల పిల్లలకు వారి చదువుకు తగ్గ ఉపకార వేతనాలు అందించాలని,60 సంవత్సరాలకు పైబడిన నిర్మాణరంగ కార్మికులకు పింఛన్ ఇవ్వాలని,భవన నిర్మాణ కార్మికుల కుటుంబ సభ్యులకు చేతివృత్తులను నేర్పించి పరికరాలు అందజేయాలని,భవన నిర్మాణ కార్మికులకు ద్విచక్ర వాహనాలు తదితర సంక్షేమ పథకాలు అమలు చేయవలసి ఉన్న అమలులో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం చెందాయని విమర్శించారు. నిర్మాణ రంగ కార్మికుల కోసం ప్రభుత్వం ప్రతేకంగా నిధులు ఏమి కేటాయించదని, భవన యజమానులు ఇచ్చిన సెస్సు ద్వారా జమ ఐనవేనని అన్నారు.ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికులకు నిధులు కేటాయించకపోగ, వెల్ఫేర్ బోర్డు నిధులను వివిధ రకాల పథకాలకు మళ్లీస్తున్నదని విమర్శించారు. భవన నిర్మాణ కార్మికులకు 22 రకాల పరీక్షలు నిర్వహించి ఫలితాలు అందజేసి చికిత్స ఇవ్వవలసి ఉన్న,అటువంటివి ఏమీ చేయకుండా కేవలం రోగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించారనే పేరుతో 460 కోట్ల రూపాయలను ప్రయివేట్ కంపెనీలకు అప్పజెప్పారని విమర్శించారు.కార్మికులకు సాంకేతిక,చిన్న చిన్న కారణాలు చూపి కార్మికులకు బోర్డు నిధులు అందకుండా చేస్తున్నారని విమర్శించారు. గడువు పూర్తయిన కార్మికుల కార్డులను రెన్యూవల్ చేయకుండా కార్మికులకు పథకాలకు దూరం చేస్తున్నారని విమర్శించారు.ఇప్పుడు కొత్తగా కార్మికుల నిధులను ఇన్సూరెన్స్ కంపెనీ లకు అప్పగించేందుకు ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నదని విమర్శించారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి మాత్రమే ఇప్పటివరకు 6000 కోట్ల రూపాయల వెల్ఫేర్ బోర్డులో నిధులు జమ అయ్యాయని వాటితో కార్మికులకు పని ప్రదేశాలలో అడ్డాలు ఏర్పాటు చేయడం కనీస మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడం వంటి వాటి కోసం ఖర్చు చేయకుండా ప్రైవేటు కంపెనీలకు అప్పగించడం ఏమిటని ప్రశ్నించారు.రాష్ట్రంలో ఎక్కడా లేని అవినీతి జోగులాంబ గద్వాల జిల్లాలో జరుగుతుందని,జిల్లా అధికార యంత్రాంగం,కొంతమంది మధ్య దళారుల ద్వారా అత్యధిక సంఖ్యలో అనర్హులకు సంక్షేమ నిధులను అప్పజెప్తున్నారని విమర్శించారు. కార్మిక వర్గం ఐక్య పోరాటాల ద్వారా సాధించుకున్న హక్కుల కోసం పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.రాష్ట్ర మహాసభలు ఈనెల 22,23 తేదీల్లో భద్రాచలంలో,రాజస్థాన్ లోని సికార్లో జాతీయ మహాసభలు జరగనున్నాయని వీటిని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ మహాసభలలో సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఏ వెంకటస్వామి,వివి నరసింహ,జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ,భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రామకృష్ణ,వెంకటేష్ నాయకులు అంజి,కదిర్,రవి,గోపాల్, మల్లి,సీతారాం, వెంకటేష్,పాంటన్న, నర్సింహా, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా కలెక్టర్ సంతోష్‌ని కలిసిన జిల్లా నూతన రెడ్ క్రాస్ పాలక మండలి సభ్యులు

గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 3 (ప్రభాత ఉదయం)ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జోగులాంబ గద్వాల జిల్లా పాలకమండలికి ఎన్నికైన నూతన కార్యనిర్వాహక సభ్యులు బుధవారం కలెక్టరేట్ క్యాంప్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ , ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు బి . ఎమ్. సంతోష్ ని మర్యాదపూర్వకంగా కలిసి బోకే అందజేసి శాలువతో సత్కరించడం జరిగింది. మూడు సంవత్సరాల పదవీ కాలానికి ఎన్నికైన ఈ కార్యనిర్వహక సభ్యులు గౌరవ జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనుటకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.అంతేకాదు చాలా సంవత్సరాలుగా కోరుతున్న రెడ్ క్రాస్ సొసైటీ కార్యాలయం, రక్తనిధి కేంద్రం ఈ మధ్యనే మంజూరు కాబడిన వయోవృద్ధుల డే కేర్ సెంటర్ స్థల విషయంలో కలెక్టర్ సంతోష్ తో చర్చించడం జరిగింది. అంతేకాదు ఈ సందర్భంగా కలెక్టర్ రెడ్ క్రాస్ సొసైటీ నూతన పాలకమండలి వారిని గౌరవిస్తూ మీరు చేసే అన్ని కార్యక్రమాలకు నా సంపూర్ణ సహకారం ఉంటుందని రెడ్ క్రాస్ స్థల కేటాయింపు , డే కేర్ సెంటర్ భవన సదుపాయాల విషయంలో తన సంపూర్ణ సహాయ సహకారాలు ఉంటాయని ఈ సందర్భంగా తెలుపడం జరిగింది. ఇదే సందర్భంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ , జిల్లా గౌరవ రెడ్ క్రాస్ ఉపాధ్యక్షులు శ్రీ లక్ష్మీ నారాయణ ని కలిసి ఆయనను కూడా సత్కరించి రెడ్ క్రాస్ సొసైటీ భవిష్యత్తు కార్యచరణను వివరించి వారి సహాయ సహకారాల గురించి చర్చించడం జరిగింది. జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్ష, ఉపాధ్యక్షుల సహాయ సహకారాలతో నూతనంగా ఎన్నికైన పాలకమండలి చురుకుగా తమ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తుందని ఆశిద్దాం.ఈ కార్యక్రమంలో సొసైటీ ఉపాధ్యక్షులు తాహిర్,కోశాధికారి ధనలక్ష్మి, కార్యనిర్వాహక సభ్యులు అప్సర్ భాష, గంగాధర్ గౌడ్, చాగాపురం లక్ష్మీనారాయణ గౌడ్, అక్బర్ బాషా, నల్లారెడ్డి, బండారి పాల్ సుధాకర్ , బస్సు మోహన్ రావు పాల్గొన్నారు.

# మురుగునీటి సమస్య అధికారులు సత్వరమే పరిష్కరించండి





**జలమండలి ఎండి అశోక్ రెడ్డి**
**జూబ్లీహిల్స్ పరిధిలో**
**పర్యటించిన జలమండలి ఎండీ**
**ఏళ్లనాటి సీవరేజ్ పైప్ లైన్ల వల్ల సీవరేజ్ ఇబ్బందులు**
**మురుగు సమస్యకు శాశ్వత పరిష్కారానికి చర్యలు**
**డీ- సిల్టింగ్ పనులు పరిశీలన**

హైదరాబాద్, సెప్టెంబర్ 3 (ప్రభాత ఉదయం) నగరంలో ప్రజలు ఇబ్బందులకు గురికాకుండా మురుగునీటి సమస్య సత్వరమే అధికారులు పరిష్కరించాలని జలమండలి ఎండి అశోక్ రెడ్డి ఆదేశించారు. జలమండలి ఓ అండ్ ఎం డివిజన్-6 పరిధి.. జూబ్లీ హిల్స్ పరిధిలోని వెంకటగిరి, కృష్ణ నగర్ కాలనీ, శ్రీనగర్ కాలనీలలోని పలు సమస్యాత్మకమైన ప్రాంతాలను ఎండీ అశోక్ రెడ్డి పరిశీలించారు. మొదటగా వెంకటగిరి ప్రాంతంలో వర్షం పడ్డప్పుడు అవుట్ లెట్ సరిగ్గా లేని కారణంగా వర్షం నీరు కాలనిలో నిలిచి ప్రజలు ఇబ్బంది పడుతున్నారని.. దీంతో జలమండలి ఇటీవల వర్షాల తరువాత డీ-సిల్టింగ్ పనులు చేపట్టింది. ఈ నేపథ్యంలో జలమండలి ఎండీ అశోక్ రెడ్డి ఈ ప్రాంతంలో పర్యటించి డీ-సిల్టింగ్ పనులు పరిశీలించారు. ఏళ్లనాటి సీవరేజ్ లైన్లు, రోడ్డుకింద పూడుకుపోయినట్టు, దీంతో మట్టి, చెత్త చేరి సీవరేజ్ సాఫీగా చేరకుండా.. వీధుల్లో ఓవర్ ఫ్లో అవుతున్నట్టు అధికారులు ఎండీకి వివరించారు. దీంతో ఈ ప్రాంతంలో సీవరేజ్ లైన్లను డీ-సిల్టింగ్ చేసి తాత్కాలికంగా సమస్యలని పరిష్కరించాలని ఎండీ అధికారులను ఆదేశించారు. శాశ్వత పరిష్కారంగా మ్యాన్ హోళ్లను రోడ్డుకు సమాంతరంగా పునర్నిర్మాణం చేయాలని అధికారులకు సూచించారు. ఈ ప్రాంతంలో సర్వే నిర్వహించి సీవరేజ్ మాస్టర్ ప్లాన్ ను రూపొందించాలని సూచించారు. అలాగే, జీహెచ్ఎంసీ సంబంధించిన వాననీటి కాలువలో సీవరేజ్ నీరు చేరకుండా ప్రతేక సీవరేజ్ పైప్ లైన్లను నిర్మాణం చేపట్టాలని ఈ సందర్భంగా ఎండీ అశోక్ రెడీ అధికారులను ఆదేశించారు. అలాగే, జీహెచ్ఎంసీ వాననీటి కాలువలో డీ-సిల్టింగ్ పనులు చేపడితే ఈ సమస్య కొంతమేరకు తీరుతుందని.. ఆ పనులు వెంటనే చేపట్టాలని స్థానిక జీహెచ్ఎంసీ డీసీకి సూచించారు. జలమండలి, జీహెచ్ఎంసీ శాఖల అధికారులు సమస్య పరిష్కారానికి సమన్వయంతో పనిచేయాలనీ ఈ సందర్భంగా ఎండీ కోరారు. అనంతరం కృష్ణానగర్ కాలనీ ఏ, బీ బ్లాక్, లేబర్ అడ్డా ప్రాంతాలు, రహదారులలో మురుగుపారే ప్రాంతాల్లో పర్యటించి శాశ్వత పరిష్కారం కోసం ప్రతిపాదనలను రూపొందించి, తాత్కాలికంగా సమస్యలను పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని ఎండీ సూచించారు. రహదారులపై ఉన్న తాగునీటి వాల్వ్ చాంబర్లు కొన్ని ప్రాంతాల్లో ధ్వంసమైన విషయం ఈ పర్యటనలో ఎండీ గుర్తించారు. వెంటనే చాంబర్లలో నీరు చేరితే కలుషత నీరు సరఫరా అయ్యే అవకాశం ఉన్నందున, వెంటనే అలాంటి తాగునీటి వాల్వ్ చాంబర్లు గుర్తించి రోడ్డుకు సమాంతరంగా నిర్మించాలని ఏఎంఎస్ ఏజెన్సీని ఆదేశించారు. తాగునీటి వాల్వ్ చాంబర్ల వద్ద లీకేజీని అరికట్టి కలుషిత నీరు సరఫరా కాకుండా నిరోధించాలని అన్నారు. కలుషిత నీరు సరఫరా విషయంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇదే ప్రాంతంలో పర్యటించిన ఎండీ.. అక్కడ నిరుపయోగంగా ఉన్న చేతి పంపును గుర్తించి, దాన్ని స్పెషల్ డ్రైవ్ లో ఇంజెక్షన్ బోర్ వెల్ గా మార్చాలని ఆదేశించారు. ఇంజెక్షన్ బోర్ వెల్ గా మార్చడానికి ఇలాంటి నిరుపయోగంగా ఉన్న మరిన్ని బోర్ వెల్ లను గుర్తించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీజీఎం ప్రభు, జీఎం ఇతర అధికారులు పాల్గొన్నారు.

## పండ్ల తోటల పెంపకంపై మహిళా రైతులకు శిక్షణ కార్యక్రమం

బుద్వేల్, సెప్టెంబరు 3 (ప్రభాత ఉదయం): వ్యవసాయ, ఉద్యాన పంటలపై మహిళా రైతులకు రాజేంద్రనగర్ ఉద్యాన కళాశాల ఆవరణలో బుధవారం ఒక రోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉద్యాన విశ్వవిద్యాలయం, ముల్కనూరు సహకార గ్రామీణ పరపతి, మార్కెంటిం గ్ సొసైటీ లిమిటెడ్ ఆద్వర్యంలో ఈ శిక్షణ కార్యక్రమం జరిగింది. శిక్షణ లో హన్మకొండ జిల్లా భీమదేవరంపల్లి మండలం, ముల్కనూరు గ్రామానికి చెందిన 40 మంది మహిళా రైతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన విశ్వవిద్యాలయం పరిశోధన సంచాలకులు డాక్టర్ డి.లక్ష్మీనారాయణ, జోనల్ రీసెర్చ్ హెడ్ డాక్టర్ బి.అనిత కుమారీలు పాల్గొని పండ్ల తోటల పెం పకం, నేల ఆరోగ్య సంరక్షణ, చీడపీడల సమగ్ర యాజమాన్యం, పాడిపరిశ్రమ, కోళ్ల పెంపకం, గొర్రెల పెంపకం గురించి వివరించారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డాక్టర్ ప్రభావతి, డాక్టర్ వెం కట రమేశ్ తదితరులు పాల్గొన్నారు.





పండ్ల తోటల పెంపకం పై జరిగిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న శాస్త్రవేత్తలు, మహిళా రైతులు

## యువ తెలంగాణ ఛాంపియన్‌షిప్" విజేతగా జోగులాంబ లయన్స్ టీం

గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 3(ప్రభాత ఉదయం) హైదరబాద్ ఎల్బీ బుధవారం ఇండోర్ స్టేడియంలో జరిగిన పురుషుల యువ తెలంగాణ కబడ్డీ ఛాంపియన్‌షిప్‌లో జోగులాంబ లయన్స్ 30-20 తేడాతో భద్రాద్రి బ్రేవ్స్ ను ఓడించి విజేతగా నిలిచింది. ఆగస్టు 30 నుంచి హైదరబాద్ ఎల్బీ ఇండోర్ స్టేడియంలో యువ తెలంగాణ కబడ్డీ ఛాంపియన్‌షిప్ పోటీలను నిర్వహించారు. ఇందులో మొత్తం 8 జట్లు పాల్గొన్నాయి. బుధవారం నిర్వహించిన ఫైనల్ మ్యాచ్ లో జోగులాంబ లైయన్స్ తో భద్రాది బ్రేవ్స్ టీం తలపడింది. జోగులాంబ లయన్స్ 30-20 తేడాతో భద్రాది బ్రేవ్స్ టీం ను ఓడించింది. దీంతో యువ తెలంగాణ కబడ్డీ ఛాంపియన్‌గా జోగులాంబ లయన్స్ అవతరించింది.. జోగులాంబ లయన్స్ కబడ్డీ జట్టు, యువ కబడ్డీ సిరీస్లో భాగంగా "యువ తెలంగాణ ఛాంపియన్‌షిప్"లో పాల్గొని విజేతగా నిలవడం సంతోషకరం అని జోగులాంబ గద్వాల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షురాలు డీకే స్నిగ్ధ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా విజేతలను జిల్లా అధ్యక్షురాలుతో పాటు, అసోసియేషన్ చైర్మన్ డి.అబ్రహం, ఉపాధ్యక్షుడు రాళ్లకృష్ణ, సెక్రెటరీ కబడ్డీ నరసింహ, ట్రెజరర్ చందు, ఆర్గనైజ్ సెక్రెటరీ టి. రవి, వెంకటేశ్వర రెడ్డి, బండలవెంకట్రామాములు, కొత్త సురేష్, కమిటి సభ్యులు, క్రీడాకారులు, జిల్లా ప్రజలు జోగులాంబ లయన్స్ జట్టు కు శు భాకాంక్షలు తెలియజేశారు.






## రాజేంద్రనగర్ నవ జ్యోతి యూత్ క్లబ్‌లో

# ఘనంగా వినాయక నవ రాత్రులు







నవ జ్యోతి యూత్ క్లబ్ ఆవరణలో ప్రతిష్టించిన గణనాధుని సన్నిధిలో భక్తులు

బుద్వేల్, సెప్టెంబరు 3 (ప్రభాత ఉదయం) రాజేంద్రనగర్ నవ జ్యోతి యూత్ క్లబ్ ఆవరణలో ప్రతిష్టించిన గణనాధుని సన్నిధిలో నవరాత్రి ఉత్సవాలు భక్తి శ్రద్ధ లతో జరుగుతున్నాయి. పూజలు, భజనలతో ప్రతి రోజు భక్తి పారవశ్యం కనిపిస్తుంది. బుధవారం సాయంత్రం జరిగిన పూజలలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. పూజ ఏర్పాట్లలో నవ జ్యోతి యూత్ క్లబ్ గణేశ్ ఉత్సవ సమితి అధ్యక్షుడు పి.రవీందర్(చిన్న) ప్రధాన కార్యదర్శి డి.నర్సింహ్మారాజు, ఉ పాధ్యక్షులు వి.మహేశ్, ఎం.శ్రీకాంత్, కోశాధికారి బి.రవి కిరణ్, ఉప కోశాధికారి ఎం.విజేష్, సంయుక్త కార్యదర్శులు వి.లక్ష్మణ్ దాస్, ఎం.కార్తీక్, సాంస్కృతిక కార్యదర్శులు ఎస్ శ్రావణ్, టి.సుశీల్ కుమార్. కార్యనిర్వాహక కార్యదర్శులు సాయి సుదీప్, జి.రాకేశ్, ఎం.సురేందర్(చింటు), భజన ఇంచార్జీ బి.రాజేందర్ లు దగ్గరుండి ఏర్పాట్లు చేస్తున్నారు. వారితో పాటు యూత్ క్లబ్ అధ్యక్షుడు వేముల వెంకటేష్, ప్రధాన కార్యదర్శి ఎస్ వెంకటేశ్, కోశాధికారి జి. వేణుగోపాల్, మాజీ అధ్యక్షులు, ప్రముఖ డాక్టర్ సుల్తాన్ అమరేందర్, సభ్యులు ఎస్ గంగాధర్, ఇ శ్రీకాంత్, ఎం శ్రీనివాస్, ఎం రాంబాబు యాదవ్, వై గోపాల్, లు పూజలు, భజనలో పాల్గొంటున్నారు.



చిన్నారి దుర్గా దత్‌ను ఆశీర్వదిస్తున్న టీజీఎస్పీడీసీఎల్ అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది

## విద్యుత్ జేఏవో శేఖర్ మనుమడు దుర్గా దత్ జన్మదిన వేడుకలు

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 3 (ప్రభాత ఉదయం) విద్యుత్ శాఖలో జేఏవోగా పనిచేస్తున్న శేఖర్, చంద్ర శేఖరరావు , మంగాదేవి దంపతుల మనుమడు దుర్గా దత్ జన్మదిన వేడుకలు మైలార్ దేవుపల్లి లోని దుర్గ కన్వెన్షన్ లో బుధవారం రాత్రి జరిగింది. లక్ష్మీ నరేశ్ దంపతుల కుమారుడు దుర్గా దత్ జన్మదిన వేడుకలకు రాజేంద్రనగర్ విద్యుత్ సర్కిల్ ఇంచార్జ్ ఎస్ ఏ ఓ కొండల్ రెడ్డి, విద్యుత్ కాంట్రాక్టర్ల సంఘం అధ్యక్షులు బి రాజశేఖర్ రెడ్డి, అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్ నాగరాజు, జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్లు వేణుగోపాల్, సురేష్ శర్మ, శ్రీనివాస్, రమాదేవి, ఉ ద్యోగులు రఘు, శ్యామ్, అలీముద్దీన్, పద్మనాభం, సత్యనారాయణ రెడ్డి, సురేష్, తదితరులు పాల్గొని చిన్నారి దుర్గాదత్ ను ఆశీర్వదించారు .

## రైడర్ గణేశ్




మానవుని తల ఎంతో ముఖ్యమైనదని, దానిని మనం కాపాడుకుంటే అది మన గుండె ను కాపాడుతుందని, అందుకే వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు ఎల్లప్పుడు హెల్మెట్ ను ధరించాలం టు బుద్వేల్ బన్సీలాల్ నగర్ లో రైడర్ బప్పా పేరుతో కిషోర్ అనే యువకుడు ఏర్పాటు చేసి ప్రతిష్టించిన వినాయకుడు చూపరులను ఎంతగానో ఆకట్టుకుంటుంది. బైక్ లు నడిపే వారు తప్పకుండ హెల్మెట్ ధరించాలంటు చెబుతూ, వినాయక మండపంలో బైక్ వద్ద పైంటు, షర్ట్ ధరించి చేతిలో హెల్మెట్ పట్టుకుని నిలబడ్డ వినాయకుని విగ్రహాన్ని ప్రతిష్ఠించి పూజలు చేసు న్నారు.

బుద్వేల్, ప్రభాత ఉదయం.



హిమాయత్ సాగర్ జలాశయం ఒడ్డున ఆరిఫుద్దీన్ మృతదేహం

## ఆరీఫుద్దీన్ మృతదేహం లభ్యం

బుద్వేల్, సెప్టెంబరు 3 (ప్రభాత ఉదయం): హిమాయత్ సాగర్ జలాశయంలో దూకి ఆత్మహత్య చేసుకున్న హాప్పీహోమ్స్ కాలనీకి చెందిన నూరుద్దీన్ కుమారుడు ఆరీఫుద్దీన్ (22) మృతదేహాం బుధవారం జలాశయం లో తేలియాడుతు కనిపించింది. డీఆర్ఎఫ్ సిబ్బంది సహాయంతో మృతదేహాన్ని బయటకు తీసిన రాజేంద్రనగర్ పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చ్యురీకి తరలించారు. పోస్టుమార్ట్మం అనంతరం మృతదేహాన్ని తల్లిదండ్రులకు అందజేశారు. రాత్రి 8:30 గంటల నమాజు తర్వాత లంగర్ హౌజ్ శ్మశానవాటికలో ఆరీఫుద్దీన్ సమాధి కార్యక్రమాలు నిర్వహించారు.

## మత సామరస్యానికి నిలయం బుద్వేల్ శ్రీ కుసుమ హరనాథ బాబా మందిరం

బుద్వేల్ శ్రీ కుసుమ హరనాథ బాబా మందిరం అవరణలో ఏర్పాటు చేసిన వినాయకుని మం డపం లో మంగళవారం రాత్రి సాజిద్ అనే ముస్లీం సోదరుడు అన్న ప్రసాదం తయారు చేసి పంపిణీ చేశారు. ఆయనకు మందిరం అధ్యక్షుడు కె శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో సన్మానం చేశారు. ఈ మందిరం ఆవరణలో ప్రతిష్టించిన గణనాధుని సన్నిదిలో జరిగే పూజా కార్యక్రమాలలో కుల మతాలకతీతంగా ముస్లీం సోదరులైన షేక్ నజీర్ తదితరులు పాల్గొని మత సామరస్యాన్ని చాటి చెబుతున్నారు. వారికి స్థానికులు సెల్యూట్ చేస్తున్నారు.



సాజిద్ ను సన్మానిస్తున్న కె శ్రీనివాస్ గౌడ్

- బుద్వేల్, ప్రభాత ఉదయం

## నేడు లాటరీ ద్వారా వినాయకుని చేతిలోని లడ్డు వేలం



రాజేంద్రనగర్ నవ జ్యోతి యూత్ క్లబ్ వినాయకుడు

బుద్వేల్, సెప్టెంబరు 3 (ప్రభాత ఉదయం): రాజేంద్రనగర్ నవజ్యోతి యూత్ క్లబ్ ఆవరణలో ప్రతిష్టించిన వినాయకుని లడ్డు వేలం ను ఉత్సవ కమిటీ ప్రతినిధులు వినూత్న పద్దతిలో వేలం వేయనున్నారు. వేలం పాటలో పాల్గొనాలనుకునే వినాయక కమిటీ కి రూ.500లు చెల్లించి టోకెన్ తీసుకోవాలి. అలా తీసుకున్న టోకెన్ లన్నింటిని ఈ నెల 4వ తేదీన సాయంత్రం వినాయకుని నిమజ్జనానికి తీసుకువెళ్లే ముందు వేలం వేస్తారు. ఎవరి టోకెన్ అయితే వేలం లో వస్తుందో వారికి లడ్డును అందచేస్తారు. ఇప్పటి వరకు 50 టోకెన్లు ఆయిపోయాయని. రేపటి వరకు మరిన్ని టోకెన్ లు వెళ్లే అవకాశం ఉందని కమిటీ అధ్యక్షుడు పి రవీందర్ (చిన్న) తెలి పారు.

# రాజేంద్రనగర్ సర్కిల్‌లో భక్తి శ్రద్ధలతో వినాయక నవరాత్రులు


పత్తి కుంట వద్ద రాజేంద్రనగర్ ఎమ్మెల్యే, గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు టి ప్రకాష్ గౌడ్ ను సన్మానిస్తున్న రాజేంద్రనగర్ గణేష్ ఉత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శి వై శ్రీధర్


నేతాజీ నగర్‌లో వినాయకుని దర్శించుకున్న బీజేపీ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి, బి ఆర్ ఎస్ మైలార్ దేవుపల్లి డివిజన్ అధ్యక్షుడు ఎస్ వెంకటేశ్


ఖైరతాబాద్ మహా గణపతి ని దర్శించుకున్న మైలార్ దేవుపల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి

బుద్వేల్, సెప్టెంబరు 3 (ప్రభాత ఉదయం): రాజేంద్రనగర్ సర్కిల్ లో వినాయక నవరాత్రి ఉత్సవాలు భక్తి శ్రద్దలతో నిర్వహిస్తున్నారు. ఎనిమిదవ రోజైన బుధవారం వినాయక మండ పాలలో పూజలు, భజనలు నిర్వహించారు. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్, కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి , నాయకులు వై.శ్రీధర్, ఎస్ వెంకటేశ్, కె.శ్రీనివాస్ గౌడ్, పి రవీందర్ (చిన్న) తదితరులు మండ పాల వద్ద గణనాధులను దర్శించుకుని పూజలు నిర్వహించారు.

**నేడు నిమజ్జనం :**

రాజేంద్రనగర్ సర్కిల్‌లో చాలా వరకు వినాయక మండపాల నిర్వాహకులు గురువారం వినాయకులను నిమజ్జనం చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు.

అందుకోసం రాజేంద్రనగర్ పత్తి కుంట, మైలార్దేవుపల్లి పల్లెచెరువు, మీరాలం చెరువుల వద్ద నిమజ్జన ఏర్పాట్లను జీహెచ్ఎంసీ అధికారులు ఏర్పాటు చేశారు.

ఈ పనులను జీహెచ్ఎంసీ దక్షిణ మండలం జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి, రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ బి.సురేందర్ రెడ్డి పర్యవేక్షిస్తున్నారు.

రాజేంద్రనగర్ డీసీపీ చింతమనేని శ్రీనివాస్ నేతృత్వంలో అడిషనల్ డీసీపీ కె.శ్రీనివాస్, ఏసీపీ తుల శ్రీనివాస్, రాజేంద్రనగర్, మైలార్దేవుపల్లి, అత్తాపూర్ ఇన్స్ పెక్టర్ లు క్యాస్ట్రో, నరేందర్, నాగేశ్వర్ రావు లు గట్టి బందోబస్తు ను ఏర్పాటు చేస్తున్నారు.

**ప్రశాంతంగా నిమజ్జనోత్సవాలు నిర్వహించుకోవాలి: ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్**

రాజేంద్రనగర్ సర్కిల్‌లో గురువారం నిర్వహించే వినాయక నిమజ్జనోత్సవాలు ప్రశాంతమైన వాతావరణంలో శాంతియుతంగా నిర్వహించుకోవాలని రాజేంద్రనగర్ గణేశ్ ఉత్సవ సమితి చైర్మన్, ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ అన్నారు. ఎలాంటి గొడవలకు తావు లేకుండ భక్తిశ్రద్ధలతో నిమజ్జన వేడుకలలో పాల్గొనాలన్నారు.




బుద్వేల్ లో.....

## బుద్వేల్ శ్రీ శివసాయి కాలనీ వ్యస్థాపక సభ్యురాలు సుజాత వైధ్య గుండె పోటుతో మృతి



బుద్వేల్, సెప్టెంబరు 3 (ప్రభాత ఉదయం): బుద్వేల్ శ్రీ శివసాయి కాలనీ వ్యవస్థపాక సభ్యులలో ఒకరైన సువాస్ వైద్య సతీమణి సుజాత వైద్య (69) గుండెపోటు తో బుధవారం ఉదయం తుది శ్వాస విడిచారు. ఆమె మరణవార్త గురించి తెలుసుకున్న కాలనీ వాసులు, కుటు ంబ సభ్యులు, బంధువులు బౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. సుజాత వైద్య కుమారుడు విశాల్ వైద్య ను ఓదార్చారు. అంత్యక్రియలు బుద్వేల్ శ్మశానవాటికలో నిర్వహించారు.


హైదర్‌గూడ లో సర్దార్ వల్లభాయి పటేల్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కొలువుదీరిన గణనాధుని దర్శించుకున్న బీజేపీ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి . చిత్రంలో స్థానిక నాయకులు కాడెం సుధాకర్, బీట్కూరి హరినాథ్, బీట్కూరి శ్రీనివాస్, బి.సతీశ్ తదితరులు

-బుద్వేల్, ప్రభాత ఉదయంం

## ఖైరతాబాద్ గణనాధున్ని దర్శించుకున్న రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి




రాజేంద్రనగర్,సెప్టెంబర్03 (ప్రభాత ఉదయం) ఖైరతాబాద్ గణనాధుని ఆశీస్సులను పొందడం సంతోషంగా ఉందని రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు.దేశ వ్యాప్తంగా ప్రఖ్యాతిగాంచిన ఖైరతాబాద్ మహా గణపతిని పూజా కార్యక్రమానికి ఆయన హాజరై స్వామివారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఆయనను కమిటీ సభ్యులు ఆహ్వానించి సన్మానించారు.ప్రత్యేక పూజలో భాగంగా విఘ్నేశ్వరునికి ఆయన చేతుల హారతి ఇచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...విఘ్నేశ్వరుడి కృపతో ప్రజలందరూ ఎంతో భక్తి శ్రద్ధలతో లంబోదరుడు ప్రజలందరి ఆశీర్వదించాలని,నిమజ్జన ప్రక్రియను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని తెలిపారు.ప్రజలందరూ అధికారులకు సహకరించాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు స్థానిక నాయకులతో కలిసి పాల్గొన్నారు

## గణనాధుని ఆశీస్సులతో ప్రజలంతా సంతోషంగా ఉండాలి

**మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్.వెంకటేష్**

రాజేంద్రనగర్,సెప్టెంబర్03(ప్రభాత ఉదయం) గణనాధుని కరుణా కటాక్షాలతో ప్రజలంతా సంతోషంగా ఉండాలని మైలార్ దేవ్ పల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్.వెంకటేష్ అన్నారు.మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని పద్మశాలిపురం,వాంబేకాలనీ,సింధూర్ కాలనీ,శ్రీరామ్ నగర్,బుద్వేల్,వెంకటేశ్వర కాలనీలలోని పలు ప్రధాన మండపాల వద్ద జరిగిన గణనాధుని వేడుకల్లో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...డివిజన్ ప్రజలు ఆయురారోగ్యాలతో ఎల్లప్పుడు సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు వివరించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రాము యాదవ్,రాజేష్ యాదవ్,ఏడ్లకడి



సూర్యం,ఈర్లపల్లి ప్రవీణ్,గుమ్మడి కుమార్,కొంపల్లి జగదీష్,ఈశ్వర్,జగన్,జి.రాజు,శేఖర్,కృష్ణారెడ్డి,రాజు,సందీప్, ఉప్పల్ శ్రీను,సతీష్,వెంకటేష్, జె.సునీల్,రాజకుమార్, వెంకటరమణ, అనిల్, సంతోష్, పవన్,కళ్యాణ్,పద్మశాలిపురం,వాంబే కాలనీ,సింధూర్



కాలనీ,శ్రీరామ్ నగర్ బుద్వేల్ మండపం నిర్వాహకులు పాల్గొన్నారు.




## ఉచిత మెగా వైద్య శిబిరానికి సహకరించిన వారికి సన్మానం

మణికొండ,సెప్టెంబర్03(ప్రభాత ఉదయం)ఉచిత వైద్య శిభిరాలను పేదలు వినియోగించుకొని ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాలని విఆర్ 4 సహయోగ్ చారిటబుల్ ట్రస్టు ట్రస్టీ అందె లక్ష్మణ్ రావు అన్నారు.ట్రస్టీ సేవా సంస్థ మణికొండ ఆధ్వర్యంలో మర్రిచెట్టు కూడలి సమీపంలోని మున్సిపల్ కమ్యూనిటీ హాల్లో దయాగ్నోస్టిక్ ఓయూకాలనీ సహకారంతో ఉచిత మెగా వైద్యశిభిరాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో ప్రజలు వచ్చి వైద్య సేవలను వినియోగించుకున్నారు.ఈ సందర్భంగా సహకరించిన మణికొండ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఎం.వివేక్,బి.మహేశ్,సాయితేజ,శివ శంకర్,బీకేశ్,లకు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నిరంజన్,సహచర అధ్యాపకులు,తోటి విద్యార్థుల సమక్షంలో ప్రశంసా పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా ట్రస్టీ చైర్మెన్ మాట్లాడుతూ...మంచి పనులు చేయడానికి ట్రస్ట్ ఎళ్లవేళలా సిద్ధంగా ఉంటుందన్నారు.ట్రస్ట్ తరపున అనేక కార్యక్రమాలను నిర్వహించడం గొప్ప విషయమని వివరించారు.ఈ కార్యక్రమంలో సహచర ట్రస్టీలు తబ్రేజ్ హుస్సేన్,దిలీప్ కక్కడ్,మోహన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ ఎస్సీ మోర్చా రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షుడు తొండుపల్లి మల్లేశ్ అనారోగ్యంతో మృతి

బుద్వేల్, సెప్టెంబరు 3 (ప్రభాత ఉదయం) : రాజేంద్రనగర్ డివిజన్ బీజేపీ ఎస్సీ మోర్చా అధ్యక్షుడు, రాజేంద్రనగర్ కు చెందిన తొండుపల్లి మల్లేశ్, అలియాస్ స్టార్ మల్లేష్ (49) అనారోగ్యంతో బుధవారం తెల్లవారుజామున మృతి చెందారు. ఆయనకు భార్య అరవింద తో పాటు ఒక కుమారుడు, కూతురు ఉన్నారు. మల్లేశ్ తల్లి తొండుపల్లి లక్ష్మమ్మ కూడా వారితోనే ఉంటున్నారు. మల్లేశ్ మరణవార్త గురించి తెలుసుకున్న బీజేపీ రాష్ట్ర నాయకులు టి.అంజన్ కుమార్, ఎస్సీ మోర్చా రాష్ట్ర నాయకులు కోరని సదానంద్, మైలార్దేవుపల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్, నాయకులు కోరని క్రాంతి, జి.బాబురావు, ఇ. వేణుగోపాల్, పసుపుల సందీప్ ముదిరాజ్, బండారి బాలక్రిష్ణ రావుల జగన్ తో పాటు వివిధ పార్టీల నాయకులు. కుల సంఘాల ప్రతినిధులు క్యాసారం శంకర్ రావు మాదిగ, పోతురాజు యాదయ్య మాదిగ, నవజ్యోతి యూత్ క్లబ్ అధ్యక్షుడు వేముల వెంకటేశ్, ప్రధాన కార్యదర్శి ఎస్ వెంకటేశ్, వీర్లపల్లి నవీన్ కుమార్, ఎం.మదుసూదన్ యాదవ్ లు మృత దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు.

**మల్లేశ్ పార్థీవ దేహంపై పార్టీ జెండా కప్పిన బీజేపీ నాయకులు :**

తొండుపల్లి మల్లేశ్ పార్థీవ దేహంపై బీజేపీ జెండా కప్పి ఆ పార్టీ నాయకులు ప్రగాఢ సాను భూతిని తెలియజేశారు. రాజేంద్రనగర్ శ్మశానవాటికలో తొండుపల్లి మల్లేశ్ సమాధి కార్యక్రమాలు జరిగాయి.


తొండుపల్లి మల్లేష్


మల్లేష్ మృత దేహం పై పార్టీ జెండా కప్పుతున్న బీజేపీ నాయకులు

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608